## క్లుప్తంగా

### మాజీ ఉపరాష్ట్రపతికి స్వాగతం



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడితో ఎంపీ బెల్లాన

**చీపురుపల్లి:** మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ స్థానిక రైల్వేస్టేషన్‌లో మంగళవారం ఘనస్వాగతం పలికారు. రాజాం పట్టణంలోనీ జీఎంఆర్ సంస్థల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రైలు మార్గంలో మంగళవారం ఉదయం చీపు రుపల్లి రైల్వేస్టేషన్‌కు వెంకయ్యనాయుడు చేరుకున్నారు. ఎంపీ బెల్లాన ఆయన తనయుడు వంశీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మంగళగిరి శ్రీను, పతివాడ రాజారావు, ఇప్పిలి తిరుమల తదితరులు వెళ్లి ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు.

### 23న గురుకుల ప్రవేశ పరీక్ష

**చీపురుపల్లి:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో అయిదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఈ నెల 23న చీపురుపల్లి గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించను న్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాణిశ్రీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. 23న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అయిదో తరగతిలో ప్రవేశాలకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు ఇంటర్ ప్రవేశాలకు పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి పరీక్ష సమయానికి గంట ముందే హాజరవ్వాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకురావాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకు రాకూడదని సూచించారు.

### చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ చంద్రశేఖర్

**చీపురుపల్లి:** పట్టణంలోని మూడు రోడ్ల జంక్షన్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు చాలా అవసరమని చెప్పారు. లయన్స్‌క్లబ్, స్టార్స్ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కందుల తవిటిరాజు, బెల్లాన వంశీకృష్ణ, ఎస్.సన్యాసిరావు, జిల్లా టెలీకాం బోర్డు మెంబర్ ఇప్పిలి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావేదిక నేడు

**శృంగవరపుకోట:** మండలంలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై ఇదివరకు సోషల్ ఆడిట్ పూర్తయిందని, ఈ నివేదికలపై బుధవారం ప్రజావేదిక నిర్వహించను న్నట్లు ఏపీఓ తిరుపతిరావు చెప్పారు. ఉదయం 9 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వేతనదారులు, ప్రజలు హాజరై తమ అభ్యంతరాలు తెలియచేయడం లేదా, సూచనలు సలహాలు ఇవ్వవచ్చని తెలిపారు.

### వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**జామి:** వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జామి పీహెచ్‌సీ వైద్యాధికారి భాగ్యరేఖ ప్రజలకు సూచించారు. మండల కేంద్రంలో ని కొత్త చెరువులో ఉపాధి హామీ వేతన దారులకు మంగళవారం ఆమె అవగాహన కల్పించారు. వడదెబ్బకు గురికాకుండా ఓఆర్‌ఎస్ ద్రావణం తాగాలని సూచించారు. 65 ఏళ్ల పైబడినవారు, గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలు, దీర్ఘకాలిక రోగులు, బీపీ, గుండెపోటు ఉన్నవారు ఎక్కువగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అనవసరంగా ఎండల్లో తిరగవద్దని సూచించారు. అనంతరం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ అనిల్‌ప్రేమ్‌కుమార్, వైద్య సిబ్బంది లక్ష్మి, భూలక్ష్మి, సత్యనారాయణ, సన్యాసిరావు, క్షేత్రసహాయకుడు రామకృష్ణ పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యక్రమాలపై నిఘా



మహిళా పోలీసులతో సమావేశమైన ఎస్‌ఐ గంగరాజు

**గజపతినగరం:** గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్‌ఐ గంగరాజు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బందితో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతున్నట్టు మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కోడి పందేలు, పేకాట, బెట్టింగ్‌లు, చీటింగ్ తదితర వాటికి పాల్పడిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు అప్పగించాలని చెప్పారు.

# సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యత

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



బొండపల్లి: వేంద్రాంలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

**బొండపల్లి:** రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని వేంద్రాం గ్రామంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ఇప్పటికే 98 శాతం నెరవేర్చారని, పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచడంతో పాటు అదనపు భవనాలను నిర్మిస్తున్నామని, నియోజకవర్గం వ్యాప్తంగా నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. గజపతినగరం బైపాస్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కొన్ని మీడియా చానెళ్లతో పాటు పత్రికలు నిత్యం బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వారి మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.వి.ప్రభాజీ, ఎంపీపీ చల్లా చలంనాయుడు, ఎంపీడీఓ ఏ.వేదవతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు బొద్దల చిన్నంనాయుడు, తహసీల్దార్ శ్రీనివాస్ మిశ్రా, సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు, గొట్లాం పీఏసీఎస్ చైర్మన్ మహంతి రమణ, వివిధ శాఖల అధికారులు

### నేడు ఒంపల్లిలో..

**బొండపల్లి:** మండలంలోని ఒంపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ చల్లా చలం నాయుడు,ఎంపీడీఓ ఎ.వేదవతి మంగళవారం తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పాల్గొంటారని, మండల అధికారులు, సంబంధిత సచివాలయ సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

### అన్ని వర్గాల ప్రజల సంతోషమే ధ్యేయం



కొత్తవలస: పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

**కొత్తవలస:** అన్ని వర్గాల ప్రజల సంతోషమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మేజర్ పంచాయతీ సచివాలయం–5 పరిధిలోని చీపురువలస గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలి నాయుడు బాబుతో కలిసి మంగళవారం నిర్వహించారు. గడప గడపకూ ఎమ్మెల్యే వెళ్లి ప్రజల యోగక్షేమాలను, పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మంచి విజన్ ఉన్న నాయకుడని, పేదల అభ్యున్నతే ఆయన ఆకాంక్ష అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం జగన్ అమలు చేస్తున్నారని చెప్పారు. జెడ్పీటీసీ నెక్కలి శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు గొరపల్లి శివ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, కొత్తవలస మేజర్ పంచాయతీ సర్పంచ్ మచ్చ రామస్వామి, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బొంతల వెంకటరావు, రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ దమ్ము రమణ, నాయకులు గొరపల్లి రవికుమార్ , మేలాస్తి అప్పారావు, రంది అప్పలనాయుడు, పెదిరెడ్ల సూరిబాబు పాల్గొన్నారు.

# సంఘాలన్నీ ఏ–గ్రేడ్‌లో ఉండేలా చర్యలు



మాట్లాడుతున్న వెలుగు ఏసీ సీతారామయ్య

**గుర్ల:** డ్వాక్రా సంఘాలన్నీ రుణాలు సకాలంలో చెల్లిస్తూ, రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ ఏ–గ్రేడ్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని వీఓఏలకు వెలుగు ఏరియా కో– ఆర్డినేటర్ జి.సీతారామయ్య ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వీఓఏ, వీఓలతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి రుణాలతో మహిళలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. సమావేశంలో స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు, ఏపీఎం నారాయణ రావు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

**లక్కవరపుకోట:** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.గున్నేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

### విద్యుత్ సరఫరాకు అంతరాయం

**శృంగవరపుకోట/ జామి:** ఎస్.కోట, ఎల్.కోట, జామి మండలాల పరిధిలో పలు ప్రాంతాలకు ఈనెల 19వ తేదీ నుంచి మే 4వ తేదీ వరకు విద్యుత్ సరఫరాలో అప్పుడప్పుడు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని విజయనగరం ఆపరేషన్ ఈఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. 132/33 కేవీ తెన్నుబొడ్డవర విద్యుత్ ఉప కేంద్రంలోని 10/16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించి ఆయిల్ ఫిల్టరేషన్ పనులు బుధవారం నుంచి మే 4 వరకు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. పనుల నిమిత్తం సదరు ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, సదరు లోడ్‌ను జిందాల్, మల్లివీడు ఫీడర్లకు బదిలీ చేస్తామని తెలిపారు. మల్లివీడు ఫీడర్‌లో అధికలోడు కారణంగా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

### పంపు ఆపరేటర్‌పై చర్యలు

**దత్తిరాజేరు:** మండలంలోని వంగర గ్రామంలో తాగునీరు సరఫరా చేసే ట్యాంకుకు వెళ్లాల్సిన నీటిని పంపు ఆపరేటర్ సన్యాసప్పు డు తన సపోటా తోటకు మళ్లిస్తున్నాడని గ్రామస్తులు అధికారులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కవిత, జేఈ నానిబాబు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు మంగళవారం విచారణ చేశారు.ట్యాంకు వద్దకు వెళ్లి నీటిని మళ్లించేందుకు పంపు ఆపరేటర్ అమర్చిన పైపును పరిశీలించారు.ట్యాంక్ నిండిన తర్వాత నీరు వృథా కాకుండా పైపు అమర్చానని ఆపరేటర్ అధికారులకు వివరణ ఇచ్చారు. విషయాన్ని అధికారులు తాగునీటి పథకం నిర్వాహక ఏజెన్సీ మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లగా.. పంపు ఆపరేటర్‌ను విధుల నుంచి తొలిగిస్తున్నట్లు చెప్పారు.

# భూసమస్యల పరిష్కారానికే రీసర్వే



డ్రోన్ సర్వేను ప్రారంభిస్తున్న ఎంపీపీ చలంనాయుడు

**బొండపల్లి:** ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర భూరీసర్వేతో పరిష్కారం లభించనుందని ఎంపీపీ చల్లా చలం నాయుడు తెలిపారు. మండలంలోని బి.రాజేరు గ్రామంలో డ్రోన్ సర్వేను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు వందేళ్ల తర్వాత ప్రభుత్వం సమగ్ర భూరీసర్వే చేపడుతోందని తెలిపారు. రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ, మండల సర్వేయర్ శివకుమార్, వీఆర్‌ఓ జి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

### అంబేడ్కర్– బుద్ధ సమ్మేళన సభ



మహిళల థింసా నృత్యం

**వేపాడ:** మండలంలోరి శింగరాయి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, గౌతమ బుద్ధుడి సమ్మేళన సభను సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.అంబేడ్కర్, బుద్ధుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బుద్ధిజం జెండాను ఆవిష్కరించారు. అతిథులు బుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా స్టీల్ ప్లాంట్ అధ్యక్షుడు డాక్టర్ మాటూరి శ్రీనివాస్, విశాఖ జిల్లా అధ్యక్షుడు డి.నవీన్ బుద్ధుడిని అంబేడ్కర్ మొదటి గురువుకు ఎందుకు ప్రకటించారో వివరించారు. ఈ సందర్భంగా ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు, మహిళల థింసా నృత్యాలు, సాంస్కృతిక ఆకట్టుకున్నాయి. సర్పంచ్ నిరుజోగి వెంకటరావు, పలు పార్టీల నాయకులు, అధికారులు దళితనేతలు పాల్గొన్నారు.

# జన నినాదం జగన్



కొత్తవలస: చీపురువలసలో ఓ ఇంటికి 'మానమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

పల్లెల్లో అందరి నోటా మా నమ్మకం నువ్వే జగనన్న అనే మాట వినిపిస్తోంది. శృంగవరపుకోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లో 'జగనన్నే మా భవిష్యత్ – మానమ్మకం నువ్వేజగన్' కార్యక్రమం 12వ రోజు మంగళవారం కొనసాగింది. గ్రామాల్లో ఇంటింటికీ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాల కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేశారా అని ప్రజలను ఆరా తీయగా.. ప్రజలు తాము ఎవరికీ రూపాయి లంచం ఇవ్వకుండానే పథకాలు అందుతున్నాయని బదులిచ్చారు. టీడీపీ పాలనలో చంద్రబాబు మహిళలు, రైతులు, అన్ని వర్గాలకూ చేసిన మోసాలను గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు ఇళ్లకు వచ్చి మాయమాటలు చెబుతారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అనంతరం ప్రజల అనుమతితో వారి ఇళ్లకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లు అతికించారు. చీపురుపల్లిలో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, కొత్తవలస మండలం చీపురువలస గ్రామంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎస్.కోట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



దత్తిరాజేరు: కోమటిపల్లిలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీటీసీ అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ వెంకన్న



గరుడుబిల్లిలో పథకాలను వివరిస్తున్న నాయకులు చిన్నం నాయుడు, తదితరులు



చీపురుపల్లి: చీపురుపల్లిలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసనాయుడు, తదితరులు



చీపురుపల్లి: గరివిడి మండలం తొండ్రంగిలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, గృహసారథులు



మెరకముడిదాం: గొల్లలమర్రివలసలో పథకాలపై సర్వే చేస్తున్న నాయకుడు కృష్ణమూర్తిరాజు, గృహసారథులు

# విద్యుత్ సమస్యలకు సత్వర పరిష్కారం



పరిష్కార వేదికలో వినతులు స్వీకరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ, తదితరులు

**గజపతినగరం:** ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సీజీఆర్‌ఎఫ్ (విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం) చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ తెలిపారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో గజపతినగరం సబ్‌డివిజన్ పరిధి విద్యుత్ వినియో గదారుల సమస్యల పరిష్కార వేదిక మంగళవారం నిర్వహించా రు. గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ, గంట్యాడ మండలాల నుంచి ఒక్కో వినతి అందింది. ఈ సందర్భంగా సీజీఆర్‌ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సీజీఆర్‌ఎఫ్ ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సీజీఆర్‌ఎఫ్‌లో ఒక చైర్మన్, ముగ్గురు గౌరవ సభ్యులు ఉంటారని తెలిపారు. ప్రధానంగా మీటర్లు కాలిపోవడం, విద్యుత్ తీగలు మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విద్యుత్ ఓల్టేజ్‌లో హెచ్చుతగ్గులు, విద్యుత్ మీటర్ల లోపాలు, కొత్తవిద్యుత్ సర్వీస్‌లు, అదనపు లోడు మంజూరు, యజమాని పేరు, కేటగిరి ఇతర మార్పిడి అంశాలు, విద్యుత్ బిల్లులో లోపాలు సరి చేయడం తదితర అన్ని సమస్యలను ఈన్యాయస్థానం ద్వారా శాశ్వతంగా పరిష్కరిస్తామని చెప్పారు.సకాలంలో సమస్యలు పరిష్కారం కాకుంటే 1912 టోల్ ఫ్రీనంబర్‌కు కాని, న్యాయస్థానం కమిటీ ల్యాండ్ లైన్ నెంబర్ 0891– 2564704ను సంప్రదించాలని సూచించారు. సీజీఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్.హరిబాబు, పి.శ్రీనివాస్, సురేంద్ర కుమార్, స్థానిక విద్యుత్‌శాఖ ఏడీ శివకుమార్, ఏఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గరిష్ట వేతనం అందేలా పనులు చేయించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి

**గంట్యాడ:** ఉపాధి హామీ వేతనదారులకు ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట వేతనం రూ.272 అందేలా పనులు కల్పించడంతో పాటు వారితో పనులు చేయించాలని ఎంపీపీ పీరుబండి హైమావతి ఉపాధి హామీ పథకం సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో మంగళవారం సమావే శం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పనికి వచ్చే వారికి మాత్రమే మస్టర్ వేయాలని , బినామీ మస్టర్లు వేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున వేతనదారులు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలన్నారు. ఉదయం 10 గంటల లోపు పనులు ముగించేయాలని తెలిపారు. వేతనదారులు వడదెబ్బకు గురికాకుండా ఒకపూట మాత్రమే పనులు పెట్టాలని కొంతమంది ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చారని, నిబంధనల ప్రకారం రెండు పూటలా పనులు చేయించాల్సి వస్తోందన్నారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్,ఏపీఓ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### 98 శాతం హామీలు అమలు



పథకాలను వివరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

**గుర్ల:** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో 98 శాతం ఇప్పటికే అమలు చేశారని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.సూర్యనారాయణరాజు, నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు.మండలంలోని పల్లిగండ్రేడులో రెండో రోజు మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్య క్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. ఎంపీడీఓ కల్యాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు బెల్లాన బంగారునాయుడు, బోళ్ల సుబ్రహ్మణ్యం, జమ్ము స్వామినాయుడు, ఎంపీటీసీ మణ్యపురి రామారావు పాల్గొన్నారు.

# మోదీ సర్కారును గద్దె దించాలి



శృంగవరపుకోట: ప్రచార భేరి కార్యక్రమంలో సీపీఐ నాయకులు

**శృంగవరపుకోట:** ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న కేంద్రంలోని మోదీ సర్కారును గద్దె దించాల్సిన అవసరం ఉందని సీపీఐ నాయకులు అన్నారు. ఎస్.కోట పట్టణంలోని శ్రీనివాసకాలనీలో ఇంటింటికీ వెళ్లి బీజేపీ సర్కారు చేసిన మోసాలు, కుట్రలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వేడివిజన్, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ అంశాలను పక్కన పెట్టేసి, విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలని చూడడం దుర్మార్గమన్నారు. సీపీఐ నాయకులు మద్ది కృష్ణ, వి.గోపి, పి.ఎల్లారావు, బి.అప్పలనాయుడు, కె.అప్పారావు, మణి, నరసింగరావు, పి.సత్తిబాబు, జి.అచ్చింనాయుడు, వై.రమేష్, బి.అప్పలనాయుడు, రమణ పాల్గొన్నారు.

### వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**గజపతినగరం:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని, నరేంద్ర మోదీ సర్కారును తక్షణమే గద్దె దింపాలని సీపీఐ జిల్లా సెక్రటరీ ఒమ్మి రమణ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ సర్కారు తీరుకు నిరసనగా నిర్వహిస్తున్న సీపీఐ ప్రచారభేరీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు.సీపీఐ నాయకులు అల్తి వరలక్ష్మి, గేదెలరామునాయుడు పాల్గొన్నారు.

### గ్రామాల్లో 'ఫ్యామిలీ డాక్టర్'



దత్తిలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సింహాద్రినాయుడు

**కొత్తవలస:** మండలంలోని వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలోని దత్తి, దన్నానపేట గ్రామాల్లో వైద్యాధికారి బి.సింహాద్రినాయుడు ఆధ్వర్యంలో మంగళవారం' ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరాలు ఏర్పాటు చేసి ఓపీ సేవలందించారు. 67 మందికి వైద్య సిబ్బంది వివిధ పరీక్షలు చేసి మందులు అందజేశారు.అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు వైద్యతనిఖీలు చేశారు. వారి బరువు,ఎత్తును కొలిచారు. సర్పంచ్ కోన దేముడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తితో ప్రమాదాల నివారణ



కొత్తవలస: శారదా కర్మాగారంలో అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు



చీపురుపల్లి: రాధికా ఆయిల్ మిల్స్ కంపెనీలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**కొత్తవలస:** విపత్తులు సంభవించే సమయంలో ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే ప్రాణ, ఆస్తి, నష్టాలను నివారించవచ్చని జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి కె.వినయ్‌కుమార్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని శారద మెటల్స్ అండ్ ఎల్లోయిస్ కర్మాగారంలో కార్మికులకు అగ్నిప్రమాదాల నివారణపై కొత్తవలస అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంగళవారం అవగాహన కల్పించారు. కర్మాగారంలో జరిగిన చిన్న చిన్న ప్రమాదాల్లో అప్రమత్తంగా వ్యవహరించి ప్రమాదాలను నివారించిన సిబ్బందికి బహుమతులు అందజేశారు. కొత్తవలస అగ్నిమాపకశాఖ అధికారి వై.అశోక్‌కుమార్, కర్మాగార సీనియర్ హెచ్ ఆర్ ప్రభాత్‌మోహన్, సీనియర్ సివిల్ జీఎం విజయ్‌భాస్కర్, శత్రుఘ్నసింగ్ సన్యాసిరావు, పద్మాకరరావు, జి.శంకరరావు పాల్గొన్నారు.

### నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

**చీపురుపల్లి:** పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా కార్మికులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖాధికారి హేమసుందర్ సూచించారు. గరివిడి శ్రీరాంనగర్‌లోని రాధికా ఆయిల్ మిల్స్ కంపెనీలో కార్మికులకు అగ్నిప్రమాదాల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల్లో ఆయిల్‌తో కూడిన అగ్నిప్రమాదాలతో పాటు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదాలు జరుగుతుంటాయని యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



గజపతినగరం: మంటలను అదుపు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

### జాగ్రత్తలు పాటించాలి

**గజపతినగరం:** గ్యాస్ ఫైర్, ఆయిల్ ఫైర్ జరిగినప్పుడు వాటిని అదుపుచేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపకశాఖ అధికారి ఎం.ఎ స్.వి.రవిప్రసాద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో పెట్రోల్ బంక్, శ్రీనివాసా గ్యాస్ ఏజెన్సీ, మార్కెట్ యార్డ్ తదితర ప్రాంతాల్లో మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. అగ్ని ప్రమాదాల్లో మంటలను అదుపు చేసే విధానాలను సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు.